# The Baptist Tabernacle of Los Angeles

Mailing Address:
P. O. Box 15308
Los Angeles, CA 90015
Phone: (213) 744-9999
E-mail: rlhymersjr@sbcglobal.net
www.sermonsfortheworld.com
www.baptisttabernacle.com




Dr. Christopher L. Cagan
Pastor

Dr. R. L. Hymers, Jr.
Pastor Emeritus

డిసెంబర్, 2020

ప్రియ స్నేహితులారా :

2020 లో సాతాను పర గందరగోళములో మనం జీవించాము కదా! అధ్యక్షుడు తొలగింపబడ్డాడు! కరోనా వైరస్ వచ్చింది! చాలా మన అడవులను విపరీత అగ్ని నాశనము చేసింది! ప్రజలు కమ్యునిష్టులను వెంబడించి, మన పట్టణాలను తగలబెట్టారు! నేను బోధించడానికి నిలబడలేకపోతున్నాను! "కొంతమంది విశ్వాసము నుండి (వెళ్ళిపోయారు) వైదొలిగారు, పీడించు ఆత్మలకు అవకాశమిచ్చారు, దయ్యపు సిద్ధాంతాలకు; వేషధారణలో అబద్ధమాడుచున్నారు; గట్టి ఇనుముతో వారి మనస్సాక్షి వాత వేయబడింది" (I తిమోతి 4:1, 2)! పోపు కూడ స్వలింగ సంపర్కానికి పత్తాసు పలికాడు! ప్రపంచమంతా విస్ఫోటానికి సిద్ధము అయింది; యేసు చెప్పాడు,

> "మరియు సూర్య, చంద్ర నక్షత్రములలో సూచనలను; భూమి మీద సముద్ర తరంగముల, ఘూష వలన; కలవరబడిన జనములకు శ్రమయు కలుగును; ఆకాశమందలి శక్తులు కదిలింపబడును, గనుక లోకము మీదికి రాబోవుచున్న వాటి విషయమై భయము కలిగి మనష్యులు ఎదురు చూచును: ధైర్యము చెడి కూలుదురు. అప్పుడు మనష్య కుమారుడు ప్రభావముతోనూ మహా మహిమతోనూ మేఘారుడుడై వచ్చుట చూతురు. ఇవి జరగ నారంభించినప్పుడు, మీరు ధైర్యము తెచ్చుకొని, మీ తలలెత్తు కొనుడి; మీ విడుదల సమీపించుచున్నదనెను" (లూకా 21:25-28).

> "తల్లిదండ్రుల చేతను, సహోదరుల చేతను; బంధువుల చేతను, స్నేహితుల చేతను మీరు అప్పగించబడుదురు; వారు మీలో కొందరిని చంపితురు" (లూకా 21:16).

ఈ వాక్య భాగములను చడువుచూ బైబిలు ప్రవచనములోని ఆఖరి దినాలలో ఉన్నమని ఎలా అనుకోలేము?

"కాని ఇది క్రిస్మస్ సమయము," మీరనవచ్చు! 1941 డిసెంబర్ లో చర్చిల్ ఇంగ్లాండ్ నుండి ఇక్కడ ఉన్నాడు ఎందుకంటే జపానీయులు పెరెల్ హార్బర్ పై బాంబులు వేసారు మరియు హిట్లర్ లండన్ పై బాంబులు వేసాడు. చర్చిల్ అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ డి. రుజువేల్ద్ తో శ్వేత సౌధములో ఉన్నాడు. అధ్యక్షుడు జాతీయ క్రిస్మస్ చెట్టును వెలిగించినప్పుడు, చర్చిల్ ఇలా అన్నాడు, "పిల్లలు వినోదము ఆటలతో కూడిన రాత్రి గడపనివ్వండి."

కాని నేను మీరు "పిల్లలం" కాదు! బెత్లెహేములో జన్మించిన బాలునిపై, మన నిరీక్షణ ఉండాలని గ్రహించే సమయమిది – రెండవ రాకడలో యేసు రాజులకు రాజుగా ప్రభువులకు ప్రభువుగా వేంచేయుచున్నాడు!

చాలా కాలము క్రిందట, 1950 లో, దేవుడు ఒక వచనము నాకిచ్చాడు భ్రష్టత్వపు ఈ రోజులలో సంఘ కాపరిగా అది నాకు సహాయ పడుతుంది.

**మా వెబ్ సైట్ వందల కొలదీ పదము పదము ప్రసంగాలను నలబై-ఐదు భాషలలో**
***WWW.SERMONSFORTHEWORLD.COM.* ద్వారా అంద చేస్తుంది.**

"నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:13).

ఫిబ్రవరి 2వ తేదిన చైనీయ కొత్త సంవత్సరాన్ని ఉదయ సాయంకాలము ఆరాధనలో మేము జరిపాము.

హోప్ వీధిలో పాత భవనములో మార్చి ఒకటిన ఆఖరి ఆదివారము. (2020) లో మిగిలిన కాలము మేము రెండు గృహాలలో, కరోనా కారణాన కలుసుకున్నాము. ప్రతి వారము ఒక పాఠము విడియోలో సిద్ధపరచి, రెండు గృహాలలో వినిపించే వారము. తరువాత భోజనము చేసేవారము.

నా 79 వ జన్మదినము ఏప్రిల్ 12, ఈస్టర్ ఆదివారము వచ్చింది. ఏప్రిల్ 16 న శ్రీమతి హైమర్స్ జన్మదినము జరిపాము. నేను చెప్పగలను, "చాలామంది కుమార్తెలున్నారు, కాని వారందరిని నీవు మించిన దానవు" (సామెతలు 31:29).

సెప్టెంబర్ 27 న మా 38 వ వివాహ వార్షికోత్సవాన్ని సంఘము జరిపించింది. గత సంవత్సరము కడుపు జబ్బుతో బాధపడ్డాను, అందుకు నేను నిలబడి బోధించడము అసాధ్యమయింది. కేన్సరు కొరకు ఇచ్చిన వైద్యము, ఒక నరాన్ని నాశనము చేసింది.

అవును, అదే సంవత్సరములో, దేవుడు మా పనిని దీవించాడు! మేము మా వెబ్ సైట్ www.sermonsfortheworld.com లో వచనము వెంబడి వచనము బైబిలు ధ్యానములు ప్రసంగాలు మూడు భాషలలో కలుపగలిగాము. మా 43 వ భాషగా (బర్మా) మయన్మార్ స్థానిక భాష కొంగ్ సోచిన్ ను కలిపాము. ఇండియా, మలయాళమును, 44 వ భాషగా కలిపాము. శ్రీలంక, భాష సింహాలానం, 45 వ భాషగా కలిపాము.

ఈ పాఠము ప్రసంగాలు ఎలా ఉపయోగ పడ్డాయో ప్రతి వారము ప్రపంచమంతటా బోధకుల నుండి అద్భుత ఈమెయిల్ లు వస్తున్నాయి.

జూలై 7 న హోప్ వీధి పాత భవనములో ఎస్క్ ప్రారంభమయింది, మా కుమారుడు రోబర్ట్ చేసిన పనికి వందనాలు.

అక్టోబర్ 13 న సంఘమంతా జాతీయ సమాధుల తోటలో జరిగిన యూజెన్ గ్రేస్ కార్యక్రమము జరుపుకుంది. 91 వ ఏట చనిపోయే కొన్ని గంటల ముందు గ్రేస్ ప్రభువును నమ్మేటట్టు డాక్టర్ కాగన్ నడిపించాడు. మన సంఘ యవన సభ్యుడు టామ్ జియాకు, గ్రేస్ పెంపుడు తండ్రి. కొన్ని వారాల తరువాత, డాక్టర్ కాగన్ శుభవార్తను గ్రేస్ భార్య, సోఫియాకు అందించాడు, ఆమెకు ఇప్పుడు నిత్యజీవము ఉంది. సాన్ గాబ్రియేల్ మన కొత్త స్థలములో ఆమె మొదటి వ్యక్తిగా బాప్తిస్మము తీసుకుంటారు. గ్రేస్ భూస్థాపన కార్యక్రమానికి శ్రీమతి హైమర్స్ నన్ను తీసుకెళ్ళారు. తరువాత ఒక్స్ నార్డ్ కు వెళ్ళాం, అక్కడ సముద్రము ఒడ్డున రెండు రోజులు గడిపాం.

నవంబర్ 22 (ఆదివారము) ఆల్ హామ్ బ్రాల్ లో డాక్టర్ కాగన్ గృహములో కృతజ్ఞత కూడిక ఉంటుంది.

నేను ఇంకా పనిచేస్తున్నాను, పాఠములు ప్రసంగాలు వ్రాస్తున్నాను, డాక్టర్ కాగన్ కు సహాయ పడుచున్నాను. కొన్ని వారాలలో, నేను నా 81 వ సంవత్సరములో ప్రవేశిస్తాను. నా ప్రశస్త భార్య, ఇలియానా బట్టి – నాకు శక్తి ఇచ్చుచున్న యేసును బట్టి నేను పని కొనసాగిస్తున్నాను.

"నన్ను బలపరచు వానియందే నేను సమస్తమును చేయగలను" (ఫిలిప్పీయులకు 4:13).

ఇది యేసు వాగ్దానము! నా భాగస్వామి డాక్టర్ క్రిష్టొఫర్ ఎల్. చాన్ సాక్ష్యముతో, ఈ ఉత్తరము మిగిస్తాను:

> సంవత్సరాల క్రిందట నాకు శాంతి లేదు. నా కొరకే జీవిస్తున్నాను. నేను దేవుని గూర్చి కాని నేను చనిపోతే ఏమవుతుంది అని గాని ఆలోచించలేదు. నన్ను నేను నమ్ముకున్నాను. నేను దేవుని నుండి పారిపోయి దాగుకున్నాను. కళాశాలలో పనిచేసి చాలా డబ్బు సంపాదించాను, కాని నేను ఒంటరిగా ఆనందము లేకుండా ఉన్నాను.
>
> నాతో మంచిగా ఉన్న కొంతమంది క్రైస్తవులను కలిసాను. గుడికి వెళ్ళడం ప్రారంభించాను. కాని నా ఇష్టానుసారంగా జీవించాను. ఒకరాత్రి పాఠశాలలో ఒక కూటానికి వెళ్ళాను. ఒక యవనస్థుడు నేను ఎప్పుడు వినని శుభవార్త చెప్పాడు – దేవుడు

నన్ను ప్రేమిస్తున్నాడని నాకు నిత్యజీవము ఇస్తాడని. ఆ జీవితము ఎలా పొందుకోవాలో చెప్పాడు. ఆ రాత్రి నేను యేసును విస్వసించాను. ఆయన నా పాపములు క్షమించి నిత్యజీవము ఇచ్చాడు.

నాకు ఇప్పుడు శాంతి ఉండు. నాకు నిత్యజీవము ఉంది. యేసు నన్ను లోపల బాగు చేసాడు. ఆయన నాకు నిరీక్షణ ఆనందము ఇచ్చాడు. నేను ఒంటరిని కాను. ఈ రాత్రి చనిపోతే, పరలోకములో దేవునితో ఉంటాను, ఎందుకంటే యేసు నాకు నిత్యజీవము ఇచ్చాడు!

యేసు కొరకు పనిచేయడంలో ఆనందిస్తున్నాను! ఆయన శక్తి కృప లేకుండా నేను అది చెయ్యలేను, డాక్టర్ కాగన్, ఇలియానా, మరియు నా కొడుకు జాన్ వెస్లీలు కూడ వచ్చే శీతాకాలములో కళాశాలలో చదవబోతున్న నాకు చాలా సహాయపడ్డారు.

యేసు మిమ్మును మీ కుటుంబమును దీవించును గాక! దయచేసి నా కొరకు కెంట్ ఫిల్ పాట్ కొరకు ప్రార్థించండి, మేము యేసు ద్వారా విడుదల అనే పుస్తకాన్ని సిద్ధ పరుస్తున్నాము! సాన్ గాబ్రియేల్ లో కొత్త చైనీయ బాప్టిస్టు సంఘమును ప్రారంభించుచుండగా దయచేసి మా కొరకు ప్రార్థించండి.



డాక్టర్ హైమర్స్ తన భార్య ఇలియానాతో, ఆయన కుమారుడు రోబర్ట్, అతని భార్య జిన్, రోబర్ట్ ఇద్దరు కుమార్తెలు, హేనా మరియు శారా. ఇంకొక బిడ్డ పుట్టాలని నేను వారి కొరకు ప్రార్థిస్తున్నాను.

క్రీస్తే నిరంతరము స్తుతింపబడును కాక!



ఆర్. ఎల్. హైమర్స్, జూనియర్.,
డి.మిన్., టిహెచ్. డి., లిట్.డి.
ఫిలిప్పీయులకు 4:13

"వివేక మార్గము విడిచి తిరుగువాడు ప్రేతల గుంపులో కాపుర ముండును" (సామెతలు 21:16).

**మా వెబ్ సైట్ వందల కొలదీ పదము పదము ప్రసంగాలను నలభై-ఐదు భాషలలో *WWW.SERMONSFORTHEWORLD.COM.* ద్వారా అంద చేస్తుంది.**